
యశోగానము గావింతును. నన్ను రక్షించుటకు మాత్రము నాకు శక్తి లేదు. పరమేశ్వరుని సాక్షిగ పలికిన నామాక్యములను మన్నించి ఒక్కసారి—కేవల మొక్కసారి దయచేయుము" అను దీనాలాపములకు శంకరశాస్త్రికి మొదట కొంచెము కనికరము కలిగెను, అది అంత్యావస్థయందుండిన దీపికాజ్వాలవలె ఒక్కసారి మెరసెను, వెంటనే శాశ్వతముగ చల్లారెను. ఆయన అంతఃకరణమున అరి షడ్వర్గమున స్వార్థాంధకారము క్రమ్ముకొనెను. పాపము, ఆర్యదేవుడు భగ్నమనోరథుడై యింటికి మరలిపోయెను.

## ౪

అమావాస్య రాత్రి. వృక్షములందును నిశ్శబ్దము.




"పరమేశ్వరుని సాక్షిగ పలికిన నామాక్యములను మన్నించి ఒక్కసారి—కేవల మొక్కసారి దయచేయుము."

గ్రామమందు గలవారందరు నిద్రించుచుండిన పిదపంతా నయనములు మెల్లమెల్లగ పరలోకమును చూచుచున్నగ మిగాయి మున్నగు వారితో సుఖములనొసంగుచుండిరి. ఓడినవారు క్రోధితులై తమ కాంతలను కష్టమాటలు వేసకొనుచుండిరి. ట్టినసమయమున నొకగుంపాగ్ద మాయాంధకారమును నిశ్శబ్దమును ఛేదించునోయనవచ్చి అనగ ఆయుడుపు కఱెను. కాలపురుషుని విరాట్ంపమును తొండమును బకా సంకటాశబ్దము తొగ్నమనివలె నంటెను. వసకాశబ్దము సత్యదేవపండితుని గృహాశమ్మో భాగ్యమునమున్న ప్రాంతయిం ప్లవరికివచ్చి బ్బు మయ్యెను. తిరిగి యథాస్థితివలె నిశ్శబ్దము.

౫

అమావాస్యరాత్రి. స్వర్గీయదీపికలవలె తారలదీప్తి సన్నగిలుచుండెను. సత్యదేవు డింటిలోనికి జనెను. అతని హృదయ మాసమయమున నిర్మలౌదార్యప్రకాశముచే నిండియుండెను. ఊరిలోనివారి నందరి నాహ్వానించి, యిష్టదైవ మగు సత్యనారాయణవ్రత మతిశోభతో చేయవలయునని యాతని మొదటి యాలోచన. వ్రతమునాడు తనభార్య పార్వతి ధరించుటకే చీరకొనవలయునను నాలోచన రెండవది. ఇంతలో గృహాంతర్భాగమున దేవు




నిల్లు సమీపించి ఆతడు తనయింటివేల్పులకు మనోవాక్కాయకర్మముల సాష్టాంగప్రణామము నాచరించెను. తరువాత మరల చావడిలోనికివచ్చి, కాలగా మిగిలిన యప్పుపత్రము లన్నింటిని భద్రముగా పూర్వపు ముఖమలుగుడ్డయందుంచి పెట్టెలో దాచెను. దినదినము క్షీణించుచుండిన తనవంశీయులపై నభిమాన మొక్కసరి ద్విగుణమయ్యెను. ఆతడాసమయమున ధైర్యోత్సాహములచే స్మృతిదప్పియుండెను. "ఈశ్వరానుగ్రహమువలన మాయిరువురి జీవనమును సుఖముగా గడుపుట కీధనము చాలును. చాలు నననేల! ఇంకేమంటె కావలసిన దేమి?" అని యాతడు ప్రసన్నహృదయు డగుచుండెను. తన భార్యరోగమునకు వారి నిరుపేదతనమే కారణమని యూహించిన యాతడీవార్త వినినంతనే పార్వతి నీరోగిణియై లేచి సాగుచుండునని యాతనియుద్దేశము. ఈ యాలోచన యాతనిమనము నందు కలిగించిన సంతోషమునకు మేరయే లేకుండెను. అయ్యో! పాపము! ఇన్ని యంచులు లోపల్నుండి సుప్తిమగ్నమునందు కల్లోలమొనర్చుచుండె, ఆతడు పార్వతి పరుండియున్న మంచమును సమీపించి, (శాస్త్రనియమానుప్రకారము) నిదురించుచున్న యామెను మేలుకొలుపు నుద్దేశముతో నామెపై చేయివైచి కదల్చి, "పార్వతీ, లెమ్ము. కన్నుల తెరువుము. శ్రీ సత్యనారాయణమూర్తి మన ప్రార్థన నంగీకరించినాడు; మనపై తనయద్వితీయ

